1. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ **2023**ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అక్టోబర్ **30** నుండి నవంబర్ **5** వరకు నిర్వహిస్తుంది




కేంద్ర విజిలెన్స్ కమిషన్ (CVC) ఆదేశాల మేరకు విశాఖ పోర్టు అథారిటీ ఈ నెల 30 నుంచి నవంబర్ 5 వరకు విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ (VAW) నిర్వహిస్తోంది. 'అవినీతికి నో చెప్పండి; దేశానికి కట్టుబడి ఉండండి' అనే ఇతివృత్తంతో CVC 'విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ 'ను నిర్వహిస్తోంది.

విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ (VAW)లో భాగంగా VPA డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పీఎల్ స్వామి, విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు సమగ్రత ప్రతిజ్ఞ చేశారు. ప్రజాజీవితంలో సమగ్రత, నైతికత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ ను నిర్వహిస్తోంది.

2. విజయవాడలో ఆలిండియా సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నవంబర్ **1** నుంచి **8** వరకు జరుగుతుంది




విజయవాడ వేదికగా నవంబర్ 1 నుంచి 8 వరకు ఆలిండియా సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ జరగనుంది. సబ్ జూనియర్ విభాగం లో U-15, U-17 బాలబాలికలు పాల్గొంటారు. దేశవ్యాప్తంగా ఉన్న బాలబాలికలు దాదాపుగా 2,500 మంది వరకు పాల్గొంటారు. విజయవాడ లో ఉన్న DRRMC) దండమూడి రాజగోపాలరావు మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం, విజయవాడ పటమట సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీ, చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం, పటమటలో ఈ పోటీలు జరుగుతాయి. AP బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి క్రీడలకు సంభందించిన పోస్టర్ ను విడుదల చేశారు.

3. **19,037** కోట్ల విలువైన అభివృద్ధి పనులను ఏపీ ప్రభుత్వం ఆమోదించింది




రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(SIPB) సమావేశం తాడేపల్లిలోని సీఎం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో 19,037 కోట్ల విలువైన పెట్టుబడులను ఆమోదించారు. ఈ పెట్టుబడులు మొత్తం 10 ప్రాజెక్టులకు సంభందించినవి ఇందులో 7 కొత్త ప్రాజెక్టులు మరియు 3 ప్రాజెక్టు విస్తరణలు ఉన్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా దాదాపుగా 70,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు.

**4.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం **2023**




1953లో మద్రాసు రాష్ట్రం నుండి పదకొండు తెలుగు మాట్లాడే జిల్లాలు ఏకమై ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ గా మారింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం ఈ రోజును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. టంగుటూరి ప్రకాశం పంతులు నూతనంగా ఏర్పడిన ఈ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1956 నవంబరులో అదే రోజున గతంలో నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతం ఆంధ్రప్రదేశ్ లో విలీనం కావడంతో 1970లో ప్రకాశం జిల్లా, 1978లో రంగారెడ్డి జిల్లా, 1979లో విజయనగరం జిల్లాగా మరో మూడు జిల్లాలు ఏర్పడ్డాయి. ఈ విస్తరణతో మొత్తం జిల్లాల సంఖ్య 23కు చేరింది. అయితే 2014 జూన్ 2న తెలంగాణ విడిపోవడంతో ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాలతో కొనసాగింది.

5. **RINL** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ **3** ప్రతిష్టాత్మక గోల్డెన్ అవార్డులను కైవసం చేసుకుంది




రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ చైనాలోని బీజింగ్‌లో కొనసాగుతున్న క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ (ICQCC-2023) అంతర్జాతీయ సదస్సులో మూడు ప్రతిష్టాత్మక బంగారు అవార్డులను గెలుచుకుంది. స్పెషల్ బార్ మిల్, బ్లాస్ట్ ఫర్నేస్ మరియు స్టీల్ మెల్టింగ్ షాప్ యూనిట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న RINL యొక్క Quality Circle (QC) టీమ్‌లు టెస్లా, రాకర్స్ మరియు అభ్యుదయ్ ఈ అవార్డులను పొందాయి.

ప్రత్యేక బార్ మిల్లు విభాగానికి చెందిన క్వాలిటీ సర్కిల్ బృందం 'టెస్లా' కాయిల్‌పై స్కాచ్ మార్కులను తగ్గించడానికి పోయరింగ్ పైపును సవరించడంపై వారి కేస్ స్టడీని సమర్పించగా, 'బ్లాస్ట్ ఫర్నేస్ విభాగానికి చెందిన రాకర్లు టిల్టింగ్ రన్నర్ యొక్క మాన్యువల్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో మార్పుపై తమ కేస్ స్టడీని సమర్పించారు.

స్టీల్ మెల్టింగ్ షాప్ విభాగానికి చెందిన క్యూసీ బృందం 'అభ్యుదయ్' గ్యాస్ కట్టింగ్ మెషీన్‌లలో క్రాస్ ట్రావెల్ షాఫ్ట్‌ల మార్పుపై వారి కేస్ స్టడీని సమర్పించారు. ICQCC-2023లో మూడు జట్లూ ప్రతిష్టాత్మకమైన స్వర్ణ అవార్డులను గెలుచుకున్నాయి.

6. జాతీయ క్రీడలలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన క్రీడాకారులు రెండు పతకాలు సాధించారు




గోవాలో జరుగుతున్న జాతీయ క్రీడలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు రెండు పతకాలు గెలుచుకున్నారు. మహిళల 4*100 మీటర్ల రిలే ఫైనల్లో APకి చెందిన మధుకావ్య, ప్రత్యూష, భవానీ, జ్యోతి యర్రాజి విజయం సాధించి బంగారు పతాకం పొందారు. అలాగే మహిళల జావెలిన్ త్రో విభాగంలో రశ్మి శెట్టి కాంస్యం సాధించిది. ఈ రెండు పతకాలు కలుపుకుని ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ కు మొత్తం 13 పతకాలు వచ్చాయి అందులో 4 బంగారం, 2 కాంస్యం, 7 రజతం ఉన్నాయి. పట్టికలో ఆంధ్రప్రదేశ్ 16వ స్థానం లో ఉంది.

7. నర్సులకు శిక్షణ ఇచ్చేందుకు **APNMCతో APSSDC** అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆంధ్రప్రదేశ్ నర్సులు మరియు మిడ్‌వైఫ్స్ కౌన్సిల్ (APNMC)తో అంతర్జాతీయ నియామకాల కోసం నర్సులకు శిక్షణ ఇవ్వడానికి మరియు మిడ్-లెవల్ హెల్త్ కేర్ అసిస్టెంట్‌లకు శిక్షణ ఇచ్చేందుకు అవగాహన ఒప్పందం (MOU)పై సంతకం చేసింది. APSSDC సహకారంతో OMCAP మరియు APNRTS వంటి వివిధ వాటాదారులు అంతర్జాతీయ నియామకాలను ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా ఎంఓయూపై సంతకాలు చేశారు.

APNMC నర్సులు, నర్సింగ్ విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఆరోగ్య సంరక్షణ రంగంలో వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అందించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందించడానికి APSSDCకి సహాయం చేస్తుంది.




| మరింత చదవండి | |
|---|---|
| తాజా ఉద్యోగ ప్రకటనలు | ఇక్కడ క్లిక్ చేయండి |
| ఉచిత స్టడీ మెటీరియల్ (APPSC, TSPSC) | ఇక్కడ క్లిక్ చేయండి |
| ఉచిత మాక్ టెస్టులు | ఇక్కడ క్లిక్ చేయండి |
| Adda247 తెలుగు APP | ఇక్కడ క్లిక్ చేయండి |